MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 17-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

- గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో 163 BNSS (144 సెక్షన్ ) అమలు
- పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు...
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రత.. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు .
- ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి జిల్లా ఎస్పి.
- ఎన్నికల విధులో ఉన్న సిబ్బంది అలసత్వం వహించవద్దు జిల్లా ఎస్పి ..

3లో



# నేడే ఆఖిరి ఘట్టం

- తేలనున్న పార్టీల సత్తా, అభ్యర్థుల భవిత్యవం
- ఉదయం పోలింగ్.. మధ్యాహ్నం కౌంటింగ్.. సాయంత్రం రిజల్ట్స్ ..
- 'భద్రాద్రి కొత్తగూడెం'లోని ఏడు మండలాల్లో 145 జీపీలకు ఎన్నికలు
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది
- కారేపల్లిలో పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన ఖమ్మం కలెక్టర్
- పోలింగ్ కేంద్రాల్లో ఖమ్మం సీపీ సునీల్ పర్యటన..
- పోలీసులకు పలు సూచనలు

2లో

# పనిమనుష్లులుగా చేరి.. చోరీ

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అరెస్ట్

రూ.31 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

వివరాలు వెల్లడించిన డీసీపీ రష్మీపెరుమాళ్



2లో

# ఐడీపీఎల్ భూములపై విచారణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బాలానగర్‌లోని ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐడీపీఎల్) భూముల కబ్జా ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. సర్వే నంబరు 376లో ఉన్న ఐడీపీఎల్ భూములు అన్యాక్రాంతమవుతున్నట్టు పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జాగృతి అధ్యక్షురాలు కవిత ఇటీవల ఐడీపీఎల్ భూముల కబ్జాలపై పరస్పర ఆరోపణలకు దిగిన నేపథ్యంలో నిజానిజాలు తేల్చేందుకు ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఐడీపీఎల్.. గతంలో దేశీయ ఔషధ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించినప్పటికీ.. ప్రైవేటు సంస్థల రాకతో ప్రాభవం కోల్పోయి మూతపడింది. ఐడీపీఎల్ సంస్థ ఉన్న బాలానగర్ ప్రాంతం గతంలో హైదరాబాద్ శివారులో ఉండేది. కాలక్రమంలో నగరం విస్తరణతో దాని చుట్టూ నివాస ప్రాంతాలు ఏర్పడి.. ఐడీపీఎల్ భూములకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. దశాబ్దాల క్రితం ఐడీపీఎల్ ఏర్పాటు కోసం సుమారు 891ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుతం కంపెనీ మూతపడడంతో ఈ భూములపై కబ్జాదారుల కన్నుపడింది. వీటి విలువ సుమారు రూ.20 వేల కోట్ల వరకూ ఉంటుందని అంచనా. కేంద్రంలో బీజేపీ సర్కారు అధికారంలోకి వచ్చినప్పటినుంచి దేశవ్యాప్తంగా పీఎస్‌యూలను తెగనమ్మే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఐడీపీఎల్ భూములను కూడా అమ్మేందుకు చర్యలు చేపట్టినట్టు అప్పట్లో వార్తలొచ్చాయి. కాగా, అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఈ భూములను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టింది. ఆ భూములను తిరిగి రాష్ట్రానికి అప్పగించాలని కోరుతూ కేంద్రానికి లేఖ కూడా రాసింది. గతంలో పారిశ్రామికీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి భూములు సేకరించించిందని, ఇప్పుడు ఐడీపీఎల్ మూతపడినందున ఆ భూములను తమకు స్వాధీనం చేయాలని కేసీఆర్ కేంద్రాన్ని కోరారు.

# నేడే ఆఖరి ఘట్టం

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** పల్లెపోరు తుది దశకు చేరింది. మూడో దశలో ఉన్న ఆఖరి ఘట్టానికి బుధవారంతో తెరపడనుంది. దీంతో గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రక్రియ పరిపూర్ణం కానుంది. ఉదయం ఏడింటికి మొదలయ్యే పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటకు ముగుస్తుంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. వెనువెంటనే ఫలితాలు కూడా వెలువడనున్నాయి. చివరి విడత ఎన్నికలు కూడా పూర్తయితే ఈ నెల 20న నూతన సర్పంచ్‌లతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు ప్రభుత్వం కూడా సన్నద్ధమవుతోంది. కాగా, ఈ చివరి విడతలో భద్రాద్రి జిల్లాలోని ఏడు మండలాల్లో ఉన్న 145 పంచాయతీలకు, ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లో ఉన్న 168 పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. అయితే, ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ సందర్శించారు. పోలింగ్ సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, అదే మండలంలోని పెద్దతండా పోలింగ్ కేంద్రాన్ని ఖమ్మం సీపీ సునీల్‌దత్ పరిశీలించారు. పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల తుది విడత పోలింగ్ బుధవారంతో ముగియనుంది. ఇందుకోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. భద్రాద్రి జిల్లాలోని పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, డీఎస్పీ రెహమాన్, ఆర్డీవో మధు సందర్శించారు. సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించే తీరును పరిశీలించారు. భద్రాద్రి జిల్లాలోని జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, టేకులపల్లి, ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో కలిపి మొత్తం 155 పంచాయతీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో 10 పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 145 పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు 1,258 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బంది కూడా తమ పోలింగ్ సామగ్రితో పంపిణీ కేంద్రాల నుంచి మంగళవారం సాయంత్రమే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.



**'భద్రాద్రి'లో 145 జీపీలకు..**

మూడో విడతలో పది ఏకగ్రీవాలు పోగా.. మిగిలిన 145 పంచాయతీలకు బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. ఈ 145 స్థానాల్లో 253 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే, 1,330 వార్డులకుగాను 256 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 1,071 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిల్లో 2,802 మంది బరిలో ఉన్నారు. ఈ 145 పంచాయతీల్లో మొత్తం 1,75,074 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లో ఉన్న 168 జీపీలకు మూడో విడతలో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. నిజానికి ఈ విడతలో కారేపల్లి, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని 191 పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. వాటిలో 22 పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. ఇదే మండలాల్లో 1,742 వార్డులకుగాను 361 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 168 పంచాయతీలకు 485 మంది, 1,381 వార్డులకు 3,369 మంది పోటీలో ఉన్నారు. అయితే, ఏన్కూరు మండలం నూకాలంపాడు పంచాయతీలో నామినేషన్ దాఖలు కాలేదు, ఆ పంచాయతీ ఎస్టీలకు రిజర్వు కావడం, అక్కడ ఎస్టీలు అభ్యర్థులు లేకపోవడం వంటి కారణాలతో అక్కడ సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు కాలేదు. దీంతో అక్కడ ఎన్నికలు జరగడం లేదు. కానీ వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. అదేవిధంగా ఈ మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిల్లో ఏన్కూరు, నాచారం, జన్నారం, ఆరెకాయలపాడు గ్రామాలకు చెందిన కొందరు తమ పంచాయతీలను ఎస్టీ రిజర్వేషన్‌ను నుంచి తొలగించాలని కోర్టును ఆశ్రయించడంతో ఆ గ్రామాల్లో కూడా ఎన్నికలు జరగడం లేదు. మొత్తం 168 జీపీల్లో 2,44,283 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# పనిమనుషులుగా చేరి.. చోరీ

మారేడ్‌పల్లి, డిసెంబర్ 16: ఇండ్లలో పని మనుషులుగా చేరి..యజమానులకు నమ్మకంగా ఉంటూ..వారి ఇండ్లలోనే బంగారు, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లిన ముగ్గురు నిందితులను కారా?నా, బొల్లారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి రూ.31 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నార్త్‌జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీపీ రష్మీ పెరుమాళ్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన గజవాడ శ్రీధర్ జ్యూవెల్లరి వ్యాపారి. ఇతని ఇంట్లో నారాయణపేట జిల్లా లక్కపల్లి గ్రామానికి చెందిన ఊరగడ్డ కిష్టయ్య, మాధవి దంపతులు పని మనుషులుగా చేరారు. అయితే.. కొంత కాలంగా ఇంట్లో బంగారు బిస్కెట్లు, ఆభరణాలు మాయం అవుతుండడం తో ఇంటి యజమాని కారా?నా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా ఇంట్లో పనిచేసే కిష్టయ్య, మాధవి దంపతుల పై అనుమానంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. దొంగిలించిన బంగారు బిస్కెట్లతో నిందితులు బంగారు ఆభరణాలు చేయించుకున్నట్లు విచారణలో వెల్లడైంది. వీరి వద్ద నుంచి 24.2 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. బొల్లారంలోని డౌటన్ రోడ్‌లో నివాసం ఉండే యెల్లు సుజాత తన బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురైయ్యాయని బాధితురాలు బొల్లారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించా రు. మెదక్ జిల్లా, మాచ బొల్లారం, కుమ్మరి బస్తీ ప్రాంతానికి చెందిన జాజాల సింధు అలియాస్ చిన్నారి గత నెల క్రితం సుజాత ఇంట్లో పని మనిషిగా చేరింది. కొన్ని రోజులుగా నమ్మకంగా పని చేస్తూ వచ్చింది. ఇంటి యజమాని సుజాత తన బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను కనిపించకపోవడంతో బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అనుమానంతో పని మనిషిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించింది. నిందితురాలి వద్ద నుంచి బంగారు హారం -5.1 , కరిగించిన బంగారు ముక్క-2 తులాలు, వెండి ఆభరణాలు 61 తులాలను స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో కారా?నా, బొల్లారం ఇన్‌స్పెక్టర్లు అనురాధ, రవికుమార్, డీఐ ప్రభాకర్, డీఎస్‌ఐ లక్షణ్‌రాజ్, ఎస్‌ఐ నాగరా జు, సిబ్బంది ప్రవీణ్, రాజేశ్, శ్రీకాంత్, సోనీ, హరిబాబు, ప్రవీ ణ్ కుమార్, నవీన్ కుమార్, శ్రవన్‌కుమార్, స్వర్ణ, సంధ్య తదితరులు ఉన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఓయూ డీఈఈ



సికింద్రాబాద్, డిసెంబర్ 16: ఉస్మానియా యూనివర్సిటీలోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో బిల్డింగ్ డివిజన్ డీఈఈ ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 6వేలు లంచం తీసుకుంటూ.. ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధ ర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉస్మానియా యూనివర్సిటీలోని మానేరు హాస్టల్ భవనం మరమ్మతు పనులకు సంబంధించి ఓ కాంట్రాక్టర్‌కు రూ.14 లక్షలు పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉండగా, ఆ బిల్లుల క్లియరెన్స్ కోసం డీఈఈ శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశారు. తొలుత సదరు కాంట్రాక్టర్ రూ. 6వేల ఇచ్చినా.. మరో రూ. 6000 ఇవ్వాలని చెప్పడంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఏసీబీ అధికారులు వలపన్నీ డీఈఈ శ్రీనివాస్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. కాగా, డీఈఈ శ్రీనివాస్ మరో రెండు నెలల్లో రిటైర్ కానున్నారు.

# ఖమ్మం మధ్య గేటు వద్ద ఆర్వోబికి గ్రీన్ సిగ్నల్

- భూ సేకరణ కోసం వేచి చూస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వం వెంటపడుతున్నాం
- రాగానే పనులు మొదలు పెడతాం
- ఎంపీ వద్దిరాజు వినతికి రైల్వే అధికారుల స్పందన



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 16:** ఖమ్మం నగరంలో రెండు ప్రధాన వ్యాపార కూడళ్లు గాంధీ చౌక్, కమాన్ బజార్లను కలిపే మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి, తమ అప్పగిస్తే అక్కడ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ స్పష్టం చేశారు. ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల కోరిక మేరకు మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వే జీఎం కు గత నెలలో ఓ వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు రైల్వే జీఎం స్పందించి ఆయకు ప్రత్యుత్తరం రాశారు. ఖమ్మం - పందిళ్ళపల్లి మధ్యలో 104 లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆర్వోబి నిర్మాణం భూ సేకరణ అంశంతో ముడిపడి ఉన్నందున, అందుకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి తమకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రైల్వే జీఎం తెలియజేశారు. ఈ అంశం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ తన లేఖలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు స్పష్టం చేశారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**దేవరకొండ టౌన్ డిసెంబర్ 16 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. దేవరకొండ నందు సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీఫింగ్ కార్యక్రమం లో మాట్లాడుతూ.. బుధవారం రోజు 17వ తేదీన మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ, చింతపల్లి,కొండమల్లేపల్లి, డిండి,చందంపేట,గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుకొమ్ము, పి.ఏ పల్లి, మొత్తం 09 మండలాల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు.జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

## రాజేశ్వరాపురం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ కైవాసం

- సర్పంచ్ గా దండ రంగయ్య గారు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** రాజేశ్వరపురం గ్రామ పుర ప్రముఖులకు స్త్రీ పురుషులకు విద్యావంతులకు మేధావులకు యువతి యువకులకు అక్కలకు చెల్లెళ్లకు అమ్మలకు అక్కలకు అన్నదమ్ములకు బాబాయిలకు పెన్నాములకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా నాకు ఓటేసినటువంటి అందరికీ ధన్యవాదాలు ఎన్నికల్లో ఓటమి గెలుపు సహజమే ఓడిపోయినటువంటి వారు బాధపడాల్సిన అవసరం లేదు చింతించాల్సినటువంటి అవసరం లేదు.ఓటేసి గెలిపించినటువంటి రాజేశ్వరాపురం ప్రజానీకానికి నా శిరసు వంచి మీపాదాలకు నమస్కారం చేసుకుంటున్నాను అన్ని పార్టీల నాయకుల కలయికతో మన రాజేశ్వరాపురం అభివృద్ధి చేసుకుందామని మీ అందరి ఆశీస్సులు నాపై ఉండాలని కోరుకుంటున్నాను ఎప్పుడు మీ శ్రేయోభిలాషిని మీరందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్ని మతాల దేవుళ్లను ప్రార్థిస్తున్నాను.

## ఎమ్మెల్యేను కలిసిన గుజ్జుల మహేష్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి సోదరులు కృష్ణా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి లను రేవంత్ మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షులు అసిఫ్ అలి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాజు రెడ్డి, మాజీ బండి రఘుపతి, మల్లేష్ గౌడ్, తిరుపతి ముదిరాజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

- సర్పంచ్ సలిగంజి పృధ్వి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన సలిగంజి పృధ్వి విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని తెలిపారు.

## 7 వ వార్డు మెంబర్ గా గెలుపొందిన పులిపలుపుల అండాలు మల్లేశం గౌడ్




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ 7 వ వార్డు అభ్యర్థి పులిపలుపుల అండాలు మల్లేష్ గౌడ్ నా గెలుపుకు సహకరించిన వార్డు లోని ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు వార్డుని అభివృద్ధి చేస్తానని ఏ సమస్యలున్న అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని వార్డు అభివృద్ధి కోసమే కృషి చేస్తానని,ఈ సందర్భంగా తెలిపారు నన్ను నమ్మి గెలిపించినందుకు వార్డు లోని ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేస్తానని అన్నారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ డబ్బులను వెంటనే చెల్లించాలి

**చౌటుప్పల్.డిసెంబర్ 16. క్రైమ్ మిర్రర్ :** ఎన్నికల సిబ్బందికి ట్రైనింగ్ కి సంబంధించిన నిధులను వెంటనే ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ముత్యాలు డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మండల డిస్టిబూట్ సెంటర్ లో ఆర్డీవో ఈ శేఖర్ రెడ్డిని కలిసి వారికి వినతి పత్రమును అందజేశారు. మొదటి విడత జిపి ఎలక్షన్స్ 2025 లో పాల్గొన్న సిబ్బంది అందరికీ ట్రైనింగ్ అమౌంట్ తో కలిపి ఇచ్చినారని, మొదటి విడత పడకుండా రెండో విడత ఎలక్షన్ డ్యూటీ చేసిన ఎన్నికల సిబ్బందికి ఎన్నికల ట్రైనింగ్ డబ్బులు ఇవ్వలేదన్నారు.ఒకటవ, రెండో విడత పడకుండా మూడో విడత పడిన ఎన్నికల సిబ్బందికి కూడా ట్రైనింగ్ అమౌంటు వెంటనే ఇవ్వవలసిందిగా కోరినారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ జి టి యూజిల్లా జనరల్ సెక్రెటరీ దశరథ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జివి రమణ రావు పాల్గొన్నారు.



# బాలుది కాదూ.. అందెశ్రీ విగ్రహమే పెట్టాలి

- తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీయకూడదు
- ఆయన మంచి గాయకుడు కానీ తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని గాయపరిచాడు
- సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి తెలంగాణ ఔన్నత్యాన్ని కాపాడాలి
- అరెస్టు చేసిన వాళ్లని బెషరతుగా విడుదల చేయాలి లేకుంటే చరిత్ర హీనులుగా మారుతారు
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ )డిసెంబర్ 15:** ఎక్కడైతే బాలు విగ్రహం పెట్టాలనుకుంటున్నారో అక్కడ తెలంగాణ సహజ కవి అందెశ్రీ విగ్రహం ఏర్పాటు చేయాలని , తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంలో సమంజస నిర్ణయం కోసం మంచి ఆలోచన చేయాలని , తెలంగాణ ఔనత్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఆందోళన తలపెట్టి , నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులను అరెస్టు చేయడం సరి కాదన్నారు. ఆయన బాలసుబ్రమణ్యం మంచి గాయకుడే కాని తెలంగాణ ప్రజల ఆస్తిత్వాన్ని గాయపరచిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడని , ఆయన విగ్రహం తెలంగాణ గడ్డపై ఏర్పాటు క్షంతవ్యం కాదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించే విషయంలో బాలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గమనంలో తీసుకోవాలని తెలిపారు. ఆంధ్ర వలసవాదుల అహంకారం బాలసుబ్రహ్మణ్యం మాటలలో వ్యక్తమైదని విమర్శించారు. గతంలోనే ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారుల కు చేసిన హామీలను అమలు పరచకుండా కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి ఈ తప్పును సరి చేయకుండా మరో తప్పు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ తెలంగాణ ప్రజల ఆస్తిత్వాలను దెబ్బతీసిన బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు చేయాలని నిశ్చయం ప్రతికూల పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా బాలు విగ్రహం ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకొని తెలంగాణ



సహజ కవి అందెశ్రీ విగ్రహం ను ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టలను కాంగ్రెస్ పార్టీ పరువును కాపాడేందుకు తెలంగాణ ఉద్యమకారులు మద్దతు పలికిన విషయాన్ని మర్చిపోయి ఒక ఆంధ్ర వ్యక్తి విగ్రహం ఏర్పాటు చేసే అంశంలో జూబ్లీహిల్స్ ఎన్నికను తెలంగాణ ఉద్యమకారుల పాత్రను విస్మరించడం అంటే తెలంగాణ పట్ల తెలంగాణ ప్రజల విషయంలో తెలంగాణ ద్రోహిగా మారడమే అని దుయబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని ఉపాసమహరించుకోని పక్షంలో ఇదేవిధంగా ముందుకు పోవాలనుకుంటే తెలంగాణ ప్రజలతోపాటు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఆత్మ బలిదానాలు చేసిన కుటుంబాలు దీనిపై ఒక కార్యాచరణాన్ని రూపొందించి ఉద్యమిస్తాయని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య తన ప్రకటనలో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి పసల అన్నా మేరీ శౌరి సస్పెండ్



- సస్పెండ్ చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకూరి రాములు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసల అన్న మేరి శౌరి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాలపడుతున్నాడని, పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కలుకూరి రాములు విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈరోజు నుండి బీఆర్ఎస్ పార్టీకి పార్టీ సభ్యత్వానికి అతనికి ఎటువంటి సంబంధం లేదని పార్టీకి నమ్మకద్రోహం చేసేటటువంటి వ్యక్తులని నమ్మవద్దని పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలోచించి ఇలాంటి వ్యక్తులను పోటీ చేసే సమయంలో పోటీ చేయకుండా అడ్డుకోవాలని అంతేకాకుండా చిల్లర రాజకీయాలు చేసే వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఈరోజు బీఆర్ఎస్ పార్టీ గ్రామంలో తలెత్తుకోకుండా చేసిన వారిని పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో సస్పెండ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండు శేఖర్,పాల సంఘం చైర్మన్ మల్లం కిష్టయ్య మాజీ పాల సంఘం చైర్మన్ బూడిద పాపయ్య,మాజీ దేవాలయ చైర్మన్ నానమాల ఉప్పలయ్య,మాజీ విద్యా కమిటీ చైర్మన్ కడవెరి యాదగిరి, మత్స్య కార్మిక సంఘం చెవ్వ వెంకటేశం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

**కర్నేకంటి కమలమ్మ యాదయ్య**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సిపిఎం పార్టీ బలపర్చిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన కర్నేకంటి కమలమ్మ యాదయ్య నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు సిపిఎం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు. వెంకటాపురం గ్రామ ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించినందుకు గ్రామానికి స్వచ్ఛందంగా సేవ చేస్తానని అన్నారు.

## సర్పంచ్ ఎన్నికలలో స్వాతి బాబు అఖండ ఘనవిజయం

**గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తా**

**గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన నూతన సర్పంచ్ స్వాతి బాబు**



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** సిద్దిపేట నియోజకవర్గం, నంగునూరు మండలం నర్మెట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన స్వాతి బాబు ఘన విజయం సాధించారు. డిసెంబర్ 14 న జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పై 412 ఓట్ల మెజార్టీతో అఖండ విజయాన్ని సాధించారు. గ్రామ ఉప సర్పంచ్ గా కూచన్ విక్రమ్ ను వార్డ్ మెంబర్ల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తానని అన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అందరితో కలిసి సిద్దిపేట జిల్లా లో నర్మెట్ట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మమ్మల్ని గెలిపించిన గ్రామ ప్రజలందరికీ, బిఆర్ఎస్ పార్టీ పెద్దలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నేతల మానవతా చర్య గుర్తు తెలియని వ్యక్తికి చికిత్స

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) డిసెంబర్16:** ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్‌లోని వినాయకుడి గుడి వద్ద, గుర్తు తెలియని ఓ వ్యక్తి అస్వస్థతకు గురై, పెరాలసిస్ లక్షణాలతో క్షీణించిన స్థితిలో కనిపించాడు. అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్లు ఈ పరిస్థితిని గమనించి, అతని వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా, వణుకుతున్న గొంతుతో మాట్లాడలేని పరిస్థితిలో ఉండటంతో పూర్తి సమాచారం ఇవ్వలేక పోయాడు. అతడు ఆకలితో ఉన్నాడని గుర్తించిన ఆటో డ్రైవర్లు వెంటనే భోజనం పార్సల్ తెప్పించి మానవతతో అతనికి ఆహారం అందించారు. ఈ విషయాన్ని అంబులెన్స్ డ్రైవర్ ఎర్ర గంగాధర్‌కు తెలియజేయగా, ఆయన టి.డబ్ల్యూ.జే.ఎఫ్ కార్యవర్గ సభ్యుడు, టీజీ%-%24 ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ శ్రీధర్‌కు, సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన, శ్రీధర్ గవర్నమెంట్ డాక్టర్ కేసాగాని రాజశేఖర్ గౌడ్‌ను ఫోన్‌లో సంప్రదించి, పరిస్థితిని వివరించారు. ఆయన సూచన మేరకు గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ నరేందర్‌ను సంప్రదించగా, ఆయన తక్షణమే స్పందించి సిబ్బందిని అక్కడికి పంపించారు. అధికారుల వేగవంతమైన స్పందనతో ఆ గుర్తు తెలియని వ్యక్తిని గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స



ప్రారంభించారు. ప్రస్తుతం అతనికి అవసరమైన వైద్య సేవలు అందుతున్నాయి. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ల మానవతా దృక్పథం, అలాగే టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నేతల మరియు జర్నలిస్టుల సమయోచిత చర్యలపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# పాపిరెడ్డి నగర్ లోని ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలి

**పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** పాపిరెడ్డి నగర్ బస్తీలోగల ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ అన్నారు. మంగళవారం బస్తీబాట కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపి రెడ్డి నగర్ డి జి ఎస్ పి డి సి ఎల్ ఎలెక్ట్రిసిటీ అధికారులు డి ఈ జన ప్రియ, ఏ ఈ పీరు నాయక్ ల తో కలిసి పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి నగర్ లోని పలు వీధులలో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లను పరిశీలించారు. ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచె, కేబులింగ్ వంటి వాటిని గుర్తించి సమస్యలను వెంటనే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె లేకుంటే తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ఎక్కడెక్కడ సమస్యలు



ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మేనులు తులసీ రామ్, మణికంఠ లతో పాటు సీనియర్ నాయకులు వావిల్ల బుగ్గయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు నివాసంలో షార్ట్ సర్క్యూట్

**సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో కెపిహెచ్బి డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు రేవతి నివాసంలో సోమవారం సాయంత్రం తీవ్రంగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి, తినుబండారాలు పూర్తిగా కాలిపోయి ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైంది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కెపిహెచ్బి డివిజన్ నాయకులతో కలిసి మంగళవారం రేవతి నివాసానికి వెళ్లి సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆమెను పరామర్శించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దని, ఈ కష్ట సమయంలో పార్టీ తరఫున, వ్యక్తిగతంగా తామందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు దేశబత్తుల సుధ, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు తూము శైలేష్, సూరిబాబు, మహేందర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ సమన్వయకర్తగా గొల్ల జాన్ నియామకం

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ చైర్మన్ దీపక్ జాన్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్‌ను అసెంబ్లీ సమన్వయకర్తగా నియమించారు. ఈ సందర్భంగాగొల్ల జాన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు నమ్మకాన్ని మమ్ము కాకుండా తన వంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేశానని, ఒక బలమైన విద్యార్థి నాయకుడు నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడిగా నిలిచానని అన్నారు.

## బిజెపి మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు నివాసంలో షార్ట్ సర్క్యూట్

**సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో కెపిహెచ్బి డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు రేవతి నివాసంలో సోమవారం సాయంత్రం తీవ్రంగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి, తినుబండారాలు పూర్తిగా కాలిపోయి ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైంది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కెపిహెచ్బి డివిజన్ నాయకులతో కలిసి మంగళవారం రేవతి నివాసానికి వెళ్లి సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దని, ఈ కష్ట సమయంలో పార్టీ తరపున, వ్యక్తిగతంగా తామందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు దేశబత్తుల సుధ, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు తూము శైలేష్, సూరిబాబు, మహేందర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**




**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్:** ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఎన్నికలపై నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. జిల్లాలో డిసెంబర్ 17 న నిర్వహించే మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం హుజూర్ నగర్ పరిధిలోని గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, మఠంపల్లి, హుజూర్నగర్ మండలాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూర్నగర్ డివిజన్ పరిధిలోని హుజూర్నగర్, మఠంపల్లి,మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాల పరిధిలోని 146 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు,1318 వార్డు సభ్యులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 22 సర్పంచులు ,257 వార్డు సభ్యులు ఏకగ్రీవం అవ్వడంతో డిసెంబర్ 17 తేదీన 124 గ్రామపంచాయతీలకు, 1061 వార్డు సభ్యులకు 1176 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2:00 గంటల నుండి లెక్కింపు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు ఓటు వేయడం బాధ్యతగా భావించి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచాలు కాల్చడం లాంటివి చేయకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే విధంగా అభ్యర్థులు, అధికారులు, ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట వివిధ మండలాల ఎంపీడీఓలు, తాసీల్దార్లు ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లేఖకు స్పందించిన ప్రభుత్వం

**ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణ**

**ప్రభుత్వ నిర్ణయం ఎమ్మెల్యే నిజాయితీకి నిదర్శనం**



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐడీపీఎల్ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమాలకు, కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖకు ప్రభుత్వం స్పందించింది. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వాగతించారు. విచారణ చేయాలని కోరడమే తన నిజాయితీకి నిదర్శనమన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో తనను రాజకీయంగా ఎదుర్కోలేక కబ్జాల పేరుతో ఆరోపణలు చేస్తున్న నాయకులు ఇప్పటికైనా వారి వద్ద ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వాలని, మీడియా సంస్థలు కూడా ఆరోపణలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆధారాలను చూడాలని కోరారు. గతంలోనూ తాను సంబంధిత అధికారులకు, కలెక్టర్ కు కబ్జాలపై ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఐడీపీఎల్ భూములపై విచారణ జరపలేదని రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

## విశ్వహిందూ పరిషత్ మరియు భారతీయ యువసేన సంఘ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జిగా మద్దిశెట్టి సామేలు నియామకం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ )డిసెంబర్ 16:** విశ్వహిందూ పరిషత్ (వి ఎహ్ పి) మరియు భారతీయ యువసేవ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జిగా మద్దిశెట్టి సామేలు గారికి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ నియామకానికి సంబంధించి విశ్వహిందూ పరిషత్ నేషనల్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ అలోక్ కుమార్ గారికి, అలాగే విశ్వహిందూ పరిషత్ %-% బజరంగ్ దళ్ దక్షిణ భారత రాష్ట్రాల అధ్యక్షులు డాక్టర్ సౌరవ్ దాస్ జీ గారికి మద్దిశెట్టి సామేలు గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పంచాయతీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు పూర్తయ్యే వరకు మద్దిశెట్టి సామేలు గారు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జిగా కొనసాగుతారని అధిష్టానం స్పష్టం చేసింది డాక్టర్ సౌరవ్ దాస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ దక్షిణ భారత రాష్ట్రాల ఇన్చార్జ్

# ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం

**పాల్గొన్న మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** అయ్యప్ప స్వామి భక్తులతో పరివేష్టితమైన పడిపూజ.. ఇరుముడి కార్యక్రమం కొండ్రు గాని బొడు తండా సర్పంచ్ శారదాబిక్కు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్వాములు, భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనల అనంతరం అయ్యప్ప స్వామికి పడిపూజ నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టే కార్యక్రమం భక్తిపూర్వకంగా కొనసాగిందని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు. గురుస్వాముల మార్గదర్శకత్వంలో స్వాములు శరణుఘోషలు చేస్తూ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. గురుస్వామి బిక్కు నాయక్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గోపి నాయక్, మాజీ సర్పంచులు శారదాబిచ్య నాయక్, లాయక్ అలీ, మూడ అశోక్, కొట్యా నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు ప్రజలు సహకరించాలి
- హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్:** గ్రామపంచాయతీ ఎన్నికల కోసం పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయ్యాయని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా జరగడం కోసం హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో గల 5 పోలీస్ స్టేషన్ల గ్రామాలలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ లు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే 118 పోలింగ్ కేంద్రాల వద్ద అమల్లో ఉన్నందున ప్రజలకు తగు సూచనలు చేసినారు. 144 సెక్షన్ అమలు ఉన్నందున ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగే అవకాశమున్న సందర్భాల్లో 144 సెక్షన్ ప్రకారం ఒక ప్రాంతంలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపుగా గుమికూడడం, ఆయుధాలతో తిరగడం, ఉద్రిక్తత రేకెత్తించే కార్యకలాపాలు నిర్వర్తించడం నిషేధం. అదేవిధంగా మీ యొక్క గ్రామపంచాయతీల్లో గల పోలింగ్ కేంద్రాలలో గల 100 మీటర్ల మరియు 200 మీటర్ల గీత దాటి అనవసరం ఎవ్వరు రాకూడదు. ఈ ఆదేశాల ఉల్లంఘనపై భారత దండ నిబంధనల సెక్షన్ 188 కింద కేసులు నమోదు చేయబడుతూ, శిక్షకు గురికావాల్సి ఉంటుంది. 30 పోలీస్ యాక్ట్ నిబంధనలుపోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం జిల్లా ఎస్పీ లేదా డీఎస్పీ ప్రజా సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించే సమయం, మార్గం, షరతులను నిర్ణయించే అధికారం కలిగి ఉంటారు. పెద్ద ఎత్తున ర్యాలీలు, మిటింగ్‌లు, మైక్ సెట్లు మొదలైనవాటికి ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. అనుమతి లేకుండా లేదా విధించిన షరతులను ఉల్లంఘిస్తూ నిర్వహించే సభలు, ఊరేగింపులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. మరియు ఈ ఆదేశాలను ఉల్లంఘించే వ్యక్తులు, గుంపుల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వాలని, చట్టసమ్మతంగా ఓటు హక్కు వినియోగించుకొని ఎన్నికలను ప్రశాంతంగా జరపడంలో సహకరించాలని కోరారు.

# దండు మల్కాపురంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**చౌటుప్పల్, డిసెంబర్ 16, క్రైమ్ మిర్రర్ :** నేడు గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో మంగళవారం సీఐ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మన్మధకుమార్ మాట్లాడుతూ... యావత్ ప్రజానిక శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులు ముందుంటారని తెలిపారు. పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటే ఉంటారని నమ్మకాన్ని కలిగించడమే ఫ్లాగ్ మార్చ్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. అభ్యర్థుల మధ్య గొడవలు, వ్యక్తిగత దూషణలు లేకుండా నేడు ఎన్నికలు సజావుగా శాంతియుత వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలని సీఐ మన్మధకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సీఐ అర్జున్, ఎస్ఐ యాదగిరి, పోలీసులు పాల్గొన్నారు.

# మొదటి విడత ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి అభ్యర్థులకు సన్మానం

- బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం లో ఇటీవల జరిగిన మొదటి విడత ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి అభ్యర్థులను బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులునాగం వర్షిత్ రెడ్డి ... సన్మానించారు. మండలంలోని మన్మదాపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బొమ్ము సంతోష్- చంద్రశేఖర్ ను వార్డు సభ్యులను..., చిట్టంపహాడ్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కోరే దేవేంద్ర- సైదులుని, వార్డు సభ్యులను..., మల్లపూరాజుపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన మట్టిపల్లి మణిమాల శ్రీశైలంను, వార్డు సభ్యులను, తిరుమలగిరి గ్రామంలో సర్పంచ్ గెలుపులో క్రియాశీలకంగా పనిచేసిన వారిని... బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి వారి గ్రామాల్లో కలిసి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా సన్మానించిన అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం కోసం కావాల్సిన నిధులను అందిస్తున్న విషయాన్ని గుర్తించు కోవాలని కోరారు. మన గ్రామాల అభివృద్ధికై మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులని గుర్తు చేశారు. రైతు వేదిక నిర్మాణానికి, పల్లె ప్రకృతి వనానికి, స్మశాన వాటికకు, నర్సరీలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణాలు, పేదలు కట్టుకునే ఇంటికి ఆర్థిక సాయం, రైతులకు ఒక్కో ఎకరా ఎరువుల సబ్సిడీ కింద, ఉచిత బియ్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రతి సిలిండర్ పై సబ్సిడీలు ఇవి కాకుండా ప్రతీ గ్రామపంచాయతీలో వెలిగే వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు, ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని, ప్రతి ఊర్లో ప్రధానమంత్రి సడక్ యోజన, సీ ఐ ఆర్ ఎఫ్ ద్వారా రోడ్లు, రూపాయి ఖర్చు లేకుండా బ్యాంక్ ఖాతా తెరిపించడం, సంక్షేమ పథకాల నగదును నేరుగా జమ చేయడం, గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు, అంగన్వాడీలకు సైతం నిధులు ఇస్తున్నది మోదీ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల బిజెపి అధ్యక్షులు దాచేపల్లి నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు పకీర్ మోహన్ రెడ్డి, నల్గొండ పట్టణ 2 టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, జిల్లా నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బి జె వై ఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మండల బిజెపి నాయకులు శ్రీకాంత్, సతీష్, గిరి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమస్యాత్మక గ్రామాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ...



**దేవరకొండ టౌన్ డిసెంబర్ 16, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ డివిజన్లో బుధవారం రోజు జరగబోయే మూడో విడత స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి తనిఖీలను నిర్వహించారు అందులో భాగంగా తాటి కోల్ విలేజ్ ను విసిట్ చేసి అక్కడ విలేజస్ తో ఇంటరాక్ట్ అయి లాండర్ మైంటైన్ చేయడం కోసం వారికి తగిన సూచనలు చేశారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు..

# మేము పేదవాళ్లం మమ్మల్ని దయచేసి ఆశీర్వదించండి

- ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా మా అమ్మను దీవించండి
- సర్పంచ్ అభ్యర్థి కరిమికొండ స్వప్న అశోక్ కూతుర్ల అభ్యర్థన

**కొయ్యలగూడెం డిసెంబర్ 16, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఈనెల 17న మూడో విడత పోలింగ్ నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరిమికొండ స్వప్న అశోక్ ల కూతుర్లు మేము పేదవాళ్ళము అని ఉంగరం గుర్తుకు ఓటు వేసి మా అమ్మను గెలిపించాలని లహరి, భువన ఓటర్ మహాశయులను వేడుకుంటున్నారు. గతంలో మా నాన్న కర్మికొండ అశోక్ కు గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా గెలిచి పనిచేసిన అనుభవం కలిగి ఉన్నాడు అని మరియు మన కొయ్యలగూడెం గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో తనకు తెలుసు అని నిత్యం గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల మన్ననలు పొందాడు అని మా కుటుంబానికి ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అని వేడుకున్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల్లో భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

- డీఐజి ఎల్ఎస్ చౌహాన్ ఐపిఎస్
- ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు.
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి నిర్వహించాలి.

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును, వినియోగించుకునేలా పటిష్ట భద్రత కల్పించాలని, జోన్-ఆరు డీఐజి ఎల్ఎస్. చౌహాన్ అన్నారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, దేవరకొండలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి, ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తీసుకుంటున్న చర్యలు, తీసుకోవాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు. జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, సాగేందుకు అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర గస్తీ, పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఐజి ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా



నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రజలతో సమన్వయం పెంచుతూ, ఓటర్లకు పూర్తి భద్రతా భరోసా కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రజలు భయాందోళనలు లేకుండా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# తొట్ల మల్లమ్మ త్యాగాల వెలకట్టలేనిది

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ ప్రాంతంలో తొట్లమల్సూరు మల్లమ్మ దంపతులది అసమాన త్యాగాల చరిత అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తొట్ల మల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నాడు తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నేటి వరకు జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో తొట్ల మల్సూరు మల్లమ్మ దంపతులది ప్రధాన పాత్ర అని, నేడు వారి కుమారుడు అన్ని ప్రజా ఉద్యమాల్లో ముందు ఉండడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు. ఇవాళ దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యమేలుతూ వామపక్ష ఉద్యమాన్ని అంతమొందిస్తామని బీరాలు పలుకుతున్నారని అటు సూర్యుడు ఇది పొడిచినా ఎర్రజెండాలు కదిలించలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి మండవ వెంకటేశ్వర్లు, మండల సిపిఐ కార్యదర్శి తోట్ల ప్రభాకర్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు గురుస్వామి ఉన్నారు.

# మణికొండ మున్సిపాలిటీని నాలుగు డివిజన్‌లుగా మార్చాలి

## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వోలం యాదగిరి

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీని నాలుగు డివిజన్‌లుగా మార్చాలి మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వోలం యాదగిరి అన్నారు. ఈ మేరకు మంగళవారం మణికొండ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో అధికారులకు అభ్యంతర పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ ప్రాంతాన్ని ఇటీవల జీహెచ్ఎంసీ



పరిధిలోకి విలీనం చేసి రెండు డివిజన్లుగా ఏర్పాటు చేసిన నిర్ణయం సరికాదన్నారు. మణికొండను నాలుగు డివిజన్లుగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వ్యాపారులు

## ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగిపోతున్న అధికారులు పట్టించుకోరా...

**గండిపేట(క్రైం మిర్రర్):** అక్రమంగా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో ట్రాఫిక్ పూర్తిగా స్థంభిస్తుందని మణికొండ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 42 ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలిసిన షాపులు ఒదువల్ల పంచవటి, మణికొండ లాంకో రోడ్‌లో వచ్చే ప్రయాణికులు చాలా ఇబ్బందికరంగా ఉంది. ఆదివారం వచ్చిందంటే చాలు చేపల మార్కెట్లు, కూరగాయాల మార్కెట్లు వాటి వల్ల ప్రయాణికులకు, పాదాచారులకు చాలా అవస్తలకు గురవుతున్నారు. వాతావరణం ఉంది కాబట్టి సర్వే నెంబర్ 42 ప్రభుత్వ భూమిలో ఎలాంటి అక్రమ షాపులు లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నారన్నారు.



# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

- శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 17 న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల లలో మూడవ విడుత 04 మండలాలలో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో .. మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి 05 మండలాలలో102 గ్రామపంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో,128పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1720 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 563 కలవు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు డీసీపీ %-%02, ఏసీపీ %-%07, సీఐలు %-%32, ఎస్ఐలు %-%97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు%-%270, కానిస్టేబుళ్లు %-%520, హెూం గార్డులు %-%240, ఆర్మ్‌డ్ సిబ్బంది %-190,ఌౘ% టీమ్స్%-%54, రూట్ మొబైల్ పార్టీలు %-57, %మిగతా సిబ్బంది సుమారు 200 మంది, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# పారిశ్యుధ్య పనులను పరిశీలించిన బండ్లగూడ జాగీరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట(క్రైం మిర్రర్):** పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహిస్తు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని బండ్లగూడ జాగీరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం పీరంచెరువు, వినాయక దేవాలయం మెయిన్ రోడ్డు, మెడ్‌సిటీ బండ్లగూడ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

